రేపు హన్మకొండకు

పీసీసీ ఛీఫ్..

- పార్టీ కార్యక్రమాలపై మహేష్‌కుమార్‌గౌడ్ సమీక్ష
- మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం
- ఈనెల 19న సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన ! 04

అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com voice of the people

శుక్రవారం 15, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :240 | పేజీలు :05

దమ్ముంటే మాతో కొట్లాడు

- పేదలకు మాత్రం నష్టం చేయొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులతో ములాఖత్ 03

జోష్

కాంగ్రెస్ విజయోత్సవ సంబురం..

- ఓరుగల్లు నుంచే ప్రజాపాలనకు దిశానిర్దేశం
- ఈనెల 19న వరంగల్‌లో భారీ బహిరంగ సభ..
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 02
- అదే రోజు 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన
- తొలి ఏడాదిలో సాధించిన విజయాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రెడీ..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి డిసెంబర్ 7వ తేదీతో ఏడాదికాలం పూర్తికానుంది. తొలి ఏడాదిలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు 26 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా నిన్న ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఇక ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు కాంగ్రెస్ ప్లాన్ చేసింది. నవంబర్ 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందున వాటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, పార్టీ శ్రేణులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

– అక్షరదర్బార్, వరంగల్

అలర్ట్..

- సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, సీపీ, కమిషనర్ 04

కార్తీక సందడి

- కిటకిటలాడిన ఆలయాలు..
- గోవింద నామస్మరణలతో మార్మోగిన బుగులోని కొండ
- కిక్కిరిసిన జాతర..
- వేయిస్తంభాల గుడిలో మహిళల దీపోత్సవం 03

ఘనంగా జీఎస్సార్ బర్త్ డే వేడుకలు

05

- ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు
- కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్ల పంపిణీ, ఆలయాల్లో పూజలు

కామారెడ్డిపల్లిలో భారీ దొంగతనం

03

- దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు
- రూ.6,90,000 వేల సొమ్ము రికవరీ
- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి

- గంజాయి రవాణా, గుడుంబా తయారీకి అడ్డుకట్ట వేయాలి
- అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలి 02
- ఎస్పీ డాక్టర్ శబరీష్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- కాంగ్రెస్ విజయోత్సవ సంబురం..
- ఓరుగల్లు నుంచే ప్రజాపాలనకు దిశానిర్దేశం
- ఈనెల 19న వరంగల్లో భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అదే రోజు 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన
- తొలి ఏడాదిలో సాధించిన విజయాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రెడీ..

అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి డిసెంబర్ 7వ తేదీతో ఏడాది కాలం పూర్తికానుంది. తొలి ఏడాదిలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు 26 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా నిన్న ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఇక ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు కాంగ్రెస్ ప్లాన్ చేసింది. నవంబర్ 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందున వాటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, పార్టీ శ్రేణులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

19న రేవంత్ రెడ్డి రాక..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 19న వరంగల్ నగర పర్యటనకు రానున్నారు. బాలసముద్రంలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రంతోపాటు నయీంనగర్ లో వంతెన ప్రారంభించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నగర అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో నాటి నుంచి ఉమ్మడి జిల్లాలో చేపట్టిన అభివృద్ధిపై సమీక్ష చేపట్టనున్నారు. అంతేగాక మామునూరులో విమానాశ్రయం స్థలాన్ని సీఎం పరిశీలించనున్నారు. హైదరాబాద్ కు ధీటుగా చారిత్రక నగరాభివృద్ధి ఇతర జిల్లాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు సమాచారం.

కార్యక్రమాల వివరాలు..

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడు ప్రాంతాలు వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తారు. ఈ మూడు సభలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. మహిళల సాధికారత, రైతుల సంక్షేమం, యూత్ ఎంపవర్‌మెంట్‌కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిన నేపథ్యంలో వాటికి సంబంధించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతారు. నవంబర్ 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆహ్వానం పంపనున్నారు. ఈ విజయోత్సవాల నేపథ్యంలో నియోజకవర్గాలవారీగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, కార్యక్రమాలపై శాఖలు, విభాగాల వారిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష

ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈమేరకు గురువారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

తాడ్వాయి పోలీస్ స్టేషన్ ను పరిశీలిస్తున్న ఎస్పీ

మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి

- గంజాయి రవాణా, గుడుంబా తయారీకి అడ్డుకట్ట వేయాలి
- అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలి
- ఎస్పీ డాక్టర్ శబరీష్

అక్షరదర్బార్, ములుగు : మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలని ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. గంజాయి రవాణా, గుడుంబా తయారీకి అడ్డుకట్ట వేయాలన్నారు. జాతీయ రహదారి 163 అడవిలో ఉన్నందున అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా నిరంతర నిఘా ఉంచాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శబరీష్ తనిఖీ చేశారు. స్టేషన్‌లో గల రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి స్థితిగతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని సిబ్బంది నైపుణ్యాన్ని పరిశీలించారు. తాడ్వాయి పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు భద్రాద్రి కొత్తగూడెం, బయ్యారం అడవులతో సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచాలని. గుత్తికోయ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. గంజాయి రవాణాపై దృష్టి సారించాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ రవీందర్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ తో నరసయ్యకు సంబంధం లేదు

ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట ప్రెస్ క్లబ్ తో నరసయ్యకు ఎలాంటి సంబంధం లేదని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కమిటీకి సమాచారం లేకుండా రెవెన్యూ, భూ సమస్యలు పరిష్కరిస్తామని పత్రిక ప్రకటన విడుదల చేశాడని, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ముసుగులో దసరా పండుగకి సహకరించాలంటూ ప్రభుత్వ అధికారులకు లెటర్ ప్యాడ్ పై కమిటీ, కమిటీ సభ్యుల పేర్లు రాసి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పక్కదోవ పట్టించాడని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా తొలగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్ముల సతీష్ కుమార్ సహాయ కార్యదర్శి తుడుం క్రాంతికుమార్ తుడుం రవీందర్ బంక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు

అక్షర దర్బార్ దుగ్గొండి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు నియామకమయ్యారు.ఈమేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గురువారం రాజుకు నియామకపత్రం అందజేశారు. దుగ్గొండ మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల రాజు జిల్లా కార్యదర్శిగా కొనసాగుతుండగా ఆయన సేవలు గుర్తించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పెండ్యాల రాజు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ 30ఏళ్ల పోరాట ఫలితమే ఈ సమగ్ర కుల గణన అని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, భీమగాని యాదగిరి గౌడ్, కాసగాని అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాములు యాదవ్, జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతి గౌడ్, ఖానాపూరం మండల అధ్యక్షుడు గంధాతి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పరకాల పట్టణంలో ప్రముఖ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమేశ్వర స్వామికి ఎమ్మెల్యే దంపతులు అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలైన్లు

ఊరేగింపుగా వస్తున్న ప్రభబండ్లు

గండ దీపాన్ని వెలిగిస్తున్న భక్తులు

గోవిందా..హరి గోవిందా..

- నామస్మరణతో మార్మోగిన బుగులోని కొండ
- కిక్కిరిసిన జాతర ప్రాంగణం..
- లక్షలాదిగా తరలి వచ్చిన భక్తజనం
- ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు
- స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే దంపతులు

అక్షర దర్బార్,రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ప్రతి యేడు నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి జరిగే శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఈ యేడు కూడా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శుక్రవారం జాతర రెండో రోజు కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకు న్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర నలు మూలల నుండి భక్తుల రాకతో బుగులోని కొండ గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తులు ముందుగా కొండ కింద గుహలో వెలసిన శివలింగానికి అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై విరాజిల్లుతున్న కొండపై వెలసిన బుగులోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు కొండపైకి వెళుతూ గోవింద గోవిందా అంటూ నామ స్మరణ చేశారు. దీంతో కొండపై గోవింద నామస్మరణతో మార్మోగింది.

ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు

కోరిన కోర్కెలు నెరవేరితే స్వామి వారికి మొక్కుబడిగా ఏనుగు ఆకారంలో (ప్రభ) బండ్లను కట్టి మొక్కులు చెల్లించు కోవడం ఇక్కడ ఆనవాయితీ. ఈ యేడు కూడా తిరుమలగిరి గ్రామం నుండి ప్రభ బండ్లు స్వామి వారి జాతరకు బయలుదేరాయి. జాతరలో ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గండాలు పాపే గండ దీపం.

స్వామి వారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు తమ గండాలు పోవాలని తమ కుటుంబం చల్లగా ఉండాలని గండ దీపం కొండ ఎక్కుతారు. కొండ పైన ఉన్న గండ దీపంలో నూనె పోసి దీపాన్ని వెలిగిస్తారు.అనంతరం కొబ్బరి కాయలు కొట్టి తమ గండాలన్ని పోవాలని మొక్కుతారు.

ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

బుగులోని వెంకటేశ్వర స్వామిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సతీసమేతంగా దర్శించుకు న్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జాతర వరకు కొండపైకి రెండు లైన్ల రోడ్డు, కొండపైన భక్తులకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బర్త్ డే సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు.

స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

బుగులోని వెంకటేశ్వర స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి,జ్యోతి దంపతులు దర్శించుకు న్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి,గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,నాయకులు గంగుల రమణారెడ్డి,పల్నాటి శ్రీను, జాతర డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే మాతో కొట్లాడు

- పేదలకు మాత్రం నష్టం చేయొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులతో ములాఖాత్

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌కు దమ్ముంటే తమతో కోట్లాడాలని.. రాజకీయంగా తలపడాలని సూచించారు. పేదలకు మాత్రం నష్టం చేయవద్దని కోరారు. రేవంత్ నిర్ణయాలతో ఇప్పుడు కొడంగల్ తిరగబడిందని.. త్వరలోనే తెలంగాణ మొత్తంగా తిరగబడుతుందని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక ఏం చేయాలో తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సంగారెడ్డి జైలులో లగచర్ల రైతన్నలను బీఆర్ఎస్ పార్టీ నేతల బృందం ములాఖాత్ కోసం వెళ్ళింది. అనంతరం కేటీఆర్ మీడియా మాట్లాడుతూ.. జైలులో ఉన్న వారిని థర్డ్ డిగ్రీలు పెట్టి చిత్రహింసలు పెట్టారన్నారు. లగచర్లలో రైతుల ఇళ్ల తలుపులు పగులకొడుతూ.. బూతులు మాట్లాడుతూ కొందరు ప్రయివేటు వ్యక్తులు దాడులకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ తన పదవి అయిదేళ్లు మాత్రమే అని గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే రేపు పదవి నుంచి తీసేస్తే దిక్కు లేదని ఎద్దేవా చేసారు. జైలలో పెట్టిన 21 మంది కుటుంబాల ఉసురు రేవంత్ కు తగులుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. వారికి బెయిల్ కోసం తాము న్యాయ పోరాటం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. లగచర్లలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి జరిగాక బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి కాంగ్రెస్ వాళ్ళని వదిలేశారని పేర్కొన్నారు.

ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న మల్లేశం గౌడ్

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం పోచారం గ్రామంలో కొలపాక చందు తండ్రి సాంబయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్ హాజరై నివాళులర్పించారు. ఆయనతోపాటు యువజన సంఘ నాయకులు బీర్తి ప్రశాంత్, దండు సుధాకర్, దండు సిద్ధార్థ మహాన్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కార్యదర్శి మృతి

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహుల పేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్ (45) శుక్రవారం హనుమకొండలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు గ్రామస్తులు సంతాపం తెలిపారు.

చోరీ ఘటనలో నిందితుడి అరెస్టు

- రూ.6.90లక్షల సొమ్ము రికవరీ
- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు
- పోలీస్ సిబ్బందిని అభినందించిన డీసీపీ రవీందర్

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం కామరెడ్డి పల్లి గ్రామంలో గత నెల 23న ఓ ఇంట్లో పగటిపూట జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. పరకాల సీఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు రమేష్, శివకృష్ణ లు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్నట్లు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పరకాల పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు రాజపేట స్టేజీ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్ పై వచ్చిన వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకు న్నారు.
విచారించగా నిందితుడు హనుమకొండ జిల్లా పలివెల్పుల గ్రామానికి చెందిన మిర్యాల భాస్కర్ గా గుర్తించారు. కామారెడ్డిపల్లిలో చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. మొత్తం 169.81 గ్రాముల బంగారంతో పాటు 157 గ్రాముల వెండి నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.6.90 లక్షలు ఉన్నట్లు తెలిపారు. మిర్యాల భాస్కర్ పై గతంలో పలు కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని డీసీపీ అభినందించారు. సమావేశంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగరాజు

సర్వేను పరిశీలించిన తహసీల్దార్ నాగరాజు

అక్షర దర్బార్ నర్సింహులపేట : కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా మండలంలోని గోపతండ, పెద్ద నాగారం, వంతడుపుల,జగ్గు తండా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన సర్వేను తహసీల్దార్ నాగరాజు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం వంతడుపులలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు.

జిల్లాలో అలర్ట్..

- సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, సీపీ, కమిషనర్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, వరంగల్: ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలోని హెలీప్యాడ్‌తో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం, కాజీపేట ఆర్వోబీని కలెక్టర్లు, సీపీ, కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ పరిశీలించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లపై చర్చించారు. ఆర్ అండ్ బీ, కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పరామర్శ..

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూర్ మున్సిపల్ పరిధి ఆరో వార్డుకు చెందిన మంగళపల్లి (మేకల) వెంకటమ్మ(50) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మరణించింది. విషయం తెలుసుకున్న తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయనవెంట బీఆర్ఎస్ టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు మంగళపల్లి పల్ల వెంకన్న, టీచర్ యాకయ్య, తోళ్ళ కృష్ణ, వెంకటకృష్ణ, మంగళపల్లి మురళి, మేకల యాకయ్య, బందు యాకయ్య, కన్నీబాయ్, గూడెల్లి దయాకర్, చిలుక మల్లేష్, రాజు, మురళి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

ఓరుగల్లులో అఘోరీ..

భద్రకాళీ, కాలభైరవ ఆలయాల్లో పూజలు

అక్షరదర్బార్, హన్మకొండ: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న వివాదాస్పద నాగసాధు అఘోరీ శుక్రవారం ఓరుగల్లులో పర్యటించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని చారిత్రక భద్రకాళీ ఆలయంతోపాటు వర్ధన్నపేట మండలం ఇల్లందులోని కాలభైరవ ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత దుస్తులు లేకుండా అఘోరీ భద్రకాళీ మాతను దర్శించుకునేందుకు రాగా అధికారులు అనుమతించలేదు. చివరికి దుస్తులు ధరించి రావడంతో అమ్మవారిని అఘోరీ దర్శించుకున్నారు. కాగా.. అఘోరీమాతను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో కొద్దిసేపు ఆలయ ప్రాంగణంలో భక్తుల తాకిడి పెరిగింది.

పూజలు చేస్తున్న అఘోరా

ప్రభుత్వ పథకాలపై కళాజాత

కళాజాతలో పాల్గొన్న కళాకారులు

అక్షర దర్బార్, దుగ్గొండి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు కళాజాత కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐకెపీ సెంటర్ల ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి నెల్లుట్ల సుమన్ టీం కళాకారులు రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి టీం రైతులకు పాటల ద్వారా ఐకెపి సెంటర్లలో సన్న రకం వడ్లకు రూ.500 బోనస్, దొడ్డు రకం వడ్లను కూడా మంచి ధరలకే కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారుల చేతిలో మోసపోయి రైతన్న నష్టపోవద్దని పాటల ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, కళాకారులు యోచన, గాదెపాక బాబు, పడిదం రాజేందర్, తాళ్ల సునీల్, బరిగల రవీందర్ పాల్గొన్నారు.

రేపు హన్మకొండకు పీసీసీ చీఫ్ మహేష్..

- పార్టీ కార్యక్రమాలపై మహేష్‌కుమార్‌గౌడ్ సమీక్ష
- మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం
- ఈనెల 19న సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన !

అక్షరదర్బార్, హన్మకొండ: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రేపు హన్మకొండకు రానున్నారు. ఆయనతోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి శనివారం నగరంలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులతోపాటు ముఖ్య నేతలతో పార్టీ కార్యక్రమాలపై మహేష్‌కుమార్‌గౌడ్ సమీక్ష నిర్వహించనున్నారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం ఉంది. అదే విధంగా మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఈమేరకు హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులో భాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలిపారు. అలాగే పార్టీలో అంతర్గతంగా ఉన్న ఇబ్బందులను సైతం సరిచేస్తానని స్పష్టంచేశారు.

ఒడిషా టు హైదరాబాద్

- ఆటోలో 12 కిలోల గంజాయి తరలింపు
- ముల్కనూరు వద్ద పట్టుకున్న పోలీసులు
- ఇద్దరి నిందితులపై కేసు.. రిమాండ్

అక్షరదర్బార్, భీమదేవరపల్లి : ఒడిషా నుంచి హైదరాబాద్‌కు రోడ్డు మార్గాన ఆటోలో తరలిస్తున్న 12 కిలోల గంజాయిని ముల్కనూరు పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తన సిబ్బందితో గ్రామ శివారులో శుక్రవారం ఉదయం తనిఖీలు చేపడుతున్నాడు. హనుమకొండ నుండి హుస్నాబాద్ వైపునకు వెళ్తున్న ఆటోను ఆపి సోదాలు చేయగా అందులో ఉన్న ఇద్దరు నిందితులు ఆటో దిగి బ్యాగులు పట్టుకొని పారిపోయేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వెంబడించి పట్టుకొని వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 12 కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. దీంతో గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఒడిషా మల్కన్‌గిరి జిల్లాకు చెందిన నిందితులు ఫణి, సుభాష్ హల్దార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

గంజాయి సేవిస్తూ పట్టుబడిన విద్యార్థులు

- నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- హసన్ పర్తి ఇంజినీరింగ్ కళాశాల హాస్టల్లో ఘటన

అక్షరదర్బార్, హన్మకొండ: గుట్టుగా గంజాయి తాగుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సార్ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వెనకాల కొంతమంది విద్యార్థులు గంజాయి తాగుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఈమేరకు హసన్‌పర్తి ఎస్సై శీలం రవి తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించి గంజాయి తాగుతున్న నలుగురు విద్యార్థులను పట్టుకున్నారు. వారి నుండి 24 గ్రాముల గంజాయి గంజాయి తాగడానికి ఉపయోగించిన బాటిల్లు సీజ్ చేశారు. విద్యార్థులు శివసాయి, సాత్విక్ రెడ్డి, దినేష్, దక్షిరెడ్డిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపారు.

టారో కంపెనీ ఆధ్వర్యంలో మెకానిక్ మీట్..

అక్షర దర్బార్, పరకాల : టారో టెక్సమో కంపెనీ వారు నిర్వహించిన మెగా మెకానిక్ మీట్ అవగాహన సదస్సు విక్రమ్ ఎలక్ట్రికల్స్ డీలర్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెన్నార్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మెకానిక్ లకు మెకానిక్ టిప్స్ వారి వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ కరీముల్లా, బ్రాంచ్ మేనేజర్ చంద్ర ప్రకాష్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ మహేష్, అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ మల్లికార్జున్, సర్వీస్ ఇంజనీర్ రాజేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ఘనంగా జీఎస్సార్ బర్త్ డే వేడుకలు

- ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు
- కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన అభిమానులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అక్షరదర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన బర్త్ డేను పురస్కరించుకొని గ్రామాలు, మండల కేంద్రాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేకు కోసి, స్వీట్లు పంచి జన్మదిన వేడుకలను జరిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని గండ్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంతోపాటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఫోన్ ద్వారా పార్టీ పెద్దలు పలువురు ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మొగుళ్లపల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, పోల్నేని లింగారావు, ఆకుతోట కుమారస్వామి, కేతిపల్లి తిరుపతిరెడ్డి, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, లేకుండా మండల కాంగ్రెస్ నేతలు బాపురావు పున్నం రవితో పాటు పలువురు ఎమ్మెల్యే సత్యనారాయణరావును కలిసి బర్త్ డే గ్రీటింగ్స్ చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రూపొందించిన సాంగ్ సీడీని కొడవటంచలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రేగొండ మండలంలోని బుగులోని జాతరలో, కొడవటంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు–పద్మ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి బుగులోని వెంకటేశ్వర స్వామి, కొడవటంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. సత్యనారాయణరావు బర్త్ డేను పురస్కరించుకొని నియోజకవర్గంలో పండగ వాతావరణం కనబడింది.

సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

- దేవాదాయ ధర్మాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమావేశం

అక్షరదర్బార్, హైదరాబాద్:హైదరాబాద్ లోని సచివాలయంలో శుక్రవారం ఈ నెల 19న వరంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు తగిన ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనగామ జనగామ జిల్లా నుంచి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్, డయాస్ ఏర్పాట్లు, పార్కింగ్, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కాళోజీ కళాక్షేత్రంతో పాటు పలు అభివృద్ధి పథకాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అలాగే కాకతీయ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో స్వయం సహాయక సంఘాలతో (ఎస్‌హెచ్‌జీ) సమావేశం కానున్నట్లు తెలిపారు. అలాగే మహిళలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.

ఎమ్మెల్యే, మేయర్ పూజలు

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండలోని వేయ్యి స్థంబాల ఆలయం (రుద్రేశ్వరాలయం)లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, నగర మేయర్ సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇక్కడ సిద్దేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా మేయర్ ఆలయ ఆవరణలో దీపాలు వెలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక శోభ

- భక్తజన సంద్రంగా శైవ క్షేత్రాలు..
- ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- వేయిస్తంభాల గుడిలో ప్రముఖుల పూజలు

అక్షరదర్బార్, వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శైవ క్షేత్రాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వరంగల్‌లోని చారిత్రక వేయిస్తంభాల గుడి, పాలకుర్తిలోని సోమేశ్వరాలయం, కురవి వీరభద్రుడి ఆలయంతో పాటు మండలంలోని కందికొండ జాతర, రేగొండ మండలం లోని బుగులోని జాతరకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో ఉసిరిచెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సన్నిధానంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి దీపోత్సవం చేశారు. శివపార్వతులకు అభిషేకాలు జరిపించారు. పలు ఆలయాల్లో భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు

కురవి మండలం కందికొండలోని కందగిరి శిఖరంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎంఎల్ఏ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, టూరిజం డెవలప్‌మెంట్ ఛైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.